విశాలాంధ్ర

ఆదివారం 21 మే 2023

విశాలాంధ్ర కృష్ణా జిల్లా

సీఎం జగన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : బందర్ ప్రజల చిరకాల వాంఛ అయిన బందర్ పోర్టు నిర్మాణం చేపడుతున్న శుభతరుణంలో ప్రారంభోత్సవాన్ని విచ్చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మచిలీపట్నంలో పోర్ట్ అభివృద్ధికి కృషి చేస్తున్న పేర్ని వెంకట్రామయ్య (నాని)కి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మచిలీపట్నం పోర్ట్ నిర్మాణం పేరుతో మూడుసార్లు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పోర్టు నిర్మాణం జరుగుతున్న తీరు అభినందించదగ్గ విషయమని, పోర్ట్‌ని పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు.

సజ్జలను కలిసిన ఉర్దూ అకాడమీ సభ్యురాలు నజరానా

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకమండలి నూతన సభ్యురాలిగా నియమితులైన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకురాలు, అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లికి చెందిన షేక్ దిల్షాద్ నజరానా వైఎస్ఆర్ సీపీ కేంద్రం కార్యాలయం - తాడేపల్లిలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై విశ్వాసంతో రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకమండలిలో సభ్యురాలిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహనరెడ్డి గారికి, సజ్జల రామకృష్ణారెడ్డి గారికి నజరానా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జగన్మోహనరెడ్డి తనకు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని ఉర్దూ అకాడమీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కృషి చేస్తానని నజరానా తెలిపారు. నజరానాను రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకమండలి సభ్యురాలిగా నియమిస్తూ సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎండీ ఇంతియాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

పంట కాల్వల ప్రక్షాళన

విశాలాంధ్ర-అవనిగడ్డ : పంటకాలువలను పూర్తి స్థాయిలో ప్రక్షాలన చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం నాగాయలంక పంట కాలువలో లాకువ వద్ద నుండి వ్యర్ధాలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పంట కాలువ ద్వారా దిగువ ప్రాంతానికి తాగు, సాగునీరు విడుదల కానుండటంతో పంట కాలువలోని వ్యర్థాలను పంచాయతీ, సచివాలయ సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొరుముచ్చు ఉమా, కార్యదర్శి తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బందరు పోర్టు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు రానున్న దృష్ట్యా ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లపై ముందస్తు భద్రతా సమన్వయం(అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్) సమావేశం శనివారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జరిగింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పి.జాషువా, జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్, ఏఎస్పీలు రామాంజనేయులు, ఎవి. ప్రసాద్, పోలీసు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు, ముఖ్యమంత్రి అంతర్గత భద్రతా విభాగం అధికారులు యుగంధర్ మరియు మురళీధర్‌తో సీఎం కార్యక్రమ ఏర్పాట్లు సమీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. తొలుత తపసిపూడి పోర్టు అభివృద్ధి పనులు జరిగేచోట ఏర్పాటు చేసిన హెలిప్యాడ్-1 వద్ద భద్రతా ఏర్పాట్లు కలెక్టర్, జిల్లా ఎస్పీ, సీఎంఓ అధికారులు పరిశీలించారు. భూమిపూజ జరిగే ప్రదేశానికి ముఖ్యమంత్రి వెళతారని అన్నారు. పైలాన్ ఏర్పాటు నిర్మాణ పనులు పరిశీలించి చుట్టూ బ్యారికేడింగ్, గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. సీఎంకి స్వాగతం పలికేందుకు, భూమిపూజ, పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనే వీఐపీల జాబితాలు ముందుగా సిద్ధం చేసుకోవాలని, సీఎం రాకకు ముందుగా వీఐపీలు వేచివుండేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్ -1 చుట్టూ పూర్తిస్థాయిలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు ఐ.కిషోర్, పద్మావతి, మచిలీపట్నం పోర్టు డవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ డా.వై.విద్యాశంకర్, డిఎస్ ఓ పార్వతి, కెఆర్ఆర్ డిప్యూటీ కలెక్టర్ శివనారాయణ రెడ్డి, డిఎంఅండ్ హెచ్ ఓ డా.జి.గీతాబాయి, ఆర్అండ్బి, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్లు ఉచితంగా ఇస్తాం : రావి

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని టిడ్కో గృహల ఇదిగో ఇచ్చేస్తాం అదుగో ఇస్తామంటు ప్రజలను మోసం చేస్తునరని, నిన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు టిడిపి అధికరంలో రాగానే ఉచితంగా టిడ్కో ఇల్లు ఉచితంగా అందజేస్తామని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంటువంటి బ్యాంక్ రుణాలు లేకుండా ఉచితంగానే టిడ్కో గృహలను అందిస్తామన్నారు. జగన్‌మోహనరెడ్డి 2018 మే 7వ తేదిన గుడివాడ వచ్చిన సమయంలో 1రూపాయికే టిడ్కో గృహలు ఇస్తామని హామి ఇచ్చి మోసం చేశారన్నారు. నేడు టిడ్కో గృహల విషయంలో 1600 మందిని తప్పించి కొడాలి నాని తన అనుచరులకు అందిచడం జరిగిందన్నారు. 1600 మందికి అన్యాయం జరిగేతే పోరాటం చేస్తామన్నారు. ఇక కొడాలి నాని చేసిన అక్రమలు అంత ఇంత కాదని, నాకు ఒక్క అవకాశం ఇస్తే నాని చేసిన ఘోరాలు బయటకు లాగుతాన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, మహిళ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు డా॥గొర్జి సత్యానారయణ, పంద్రాజు సాంబశివరావు, శొంఠి రామకృష్ణ, వసంతవాడ దుర్గారావు, అసిలేటి నిర్మాల, కంచర్ల సుధాకార్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలోని సమస్యలు పరిష్కారం కోసం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రవేశ పెట్టారని పామర్రు శాసనసభ్యులు కైలేఅనిల్ కుమార్ పేర్కొన్నారు. ఆయన శనివారం ఉదయం మొవ్వ మండలంలోని మంత్రి పాలెం గ్రామ శివారు మాకులవానిపాలెం లో పర్యటించి సమస్యలు సేకరించి పరిష్కారకు అధికారులను ఆదేశించారు. ఆ గ్రామంలో మంచి నీటి కుళాయిల సమస్య, రహదారుల సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ పంది కృష్ణ, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పీటిసి రాజులపాటి పార్వతి, ఎంపీడీవో జి సుధా ప్రవీణ్, తాసిల్దార్ వీరాంజనేయ ప్రసాద్, పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి ఎం .ఎస్ .ఎస్ .మూర్తి, ఇంజనీరింగ్ అధికారులు బి రామారావు, వి భాస్కర్ రావు, కే.ఎస్.ఆర్ .ప్రసాద్, ఏ .ఓ.కే. శివప్రసాద్ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

కూచిపూడి స్టేట్ బ్యాంక్ మేనేజర్‌గా పాలలోచనాచారి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని కూచిపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ గా ఏ. పాలలోచనాచారి బాధ్యతలు చేపట్టారు. ఆయన గుంటూరు జిల్లాలోని తెనాలి బ్రాంచ్ మేనేజర్గా విధులు నిర్వహిస్తూ కూచిపూడి బ్రాంచ్ కి బదిలీ అయ్యారు. ఇక్కడ చేస్తున్న మేనేజర్ జి సుమతి తాడిగడప మేనేజర్ గా బదిలి అయ్యారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా..

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో వచ్చే నెల5వ తారీకు వరకు నిర్వహించే"మిషన్ లైఫ్" ప్రోగ్రాంలో భాగంగా రెండవ రోజైన శనివారం కూచిపూడి లో ప్లాస్టిక్ వినియోగంపై కలిగే అనర్థాలను వివరిస్తూ కిరాణా షాపులు, మామిడి పండ్ల దుకాణాలు, స్వీట్ షాపులు, కూరగాయల మార్కెట్లు, చేపల మార్కెట్ తదితర ప్రాంతాలలో కూచిపూడి గ్రామ పంచాయతీ గ్రేడ్ 5 కార్యదర్శి ఇస్లావత్ భవాని సిబ్బందితో పర్యటించారు. కూచిపూడి గ్రామాన్ని ప్రభుత్వ సూచనలను అనుసరించి ప్లాస్టిక్ రహిత మరియు పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దామని హితవు పలికారు. ప్రతి దుకాణంలో ప్లాస్టిక్ సంచులను వినియోగించరాదని వినియోగదారులను కూడా చైతన్యపరచాలని ఆమె సూచించారు. ఆమెతోపాటు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి ఉమామహేశ్వరరావు, మహిళా పోలీస్ జీ భార్గవి, ఆయా ప్రాంతాల వాలంటీర్లు పాల్గొన్నారు.

పాలిసెట్లో కొమ్మారెడ్డి విద్యార్థుల విజయదుందుబి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాల్లో ఘనవిజయం సాధించడమే కాకుండా పాలిసెట్ ఎంట్రెన్స్ ఫలితాల్లో విజయదుంధుభి మోగించారు. శనివారం విడుదలైన పాలిసెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో బండి షణ్ముఖ వెంకట్ 506 ర్యాంకు, శొంఠి దినేష్ కార్తీక్ 539వ ర్యాంకు, చంద్రల ఈశ్వరి పద్మలీల 621వ ర్యాంకు, మేకా బాల సుబ్రమణ్యం 1055వ ర్యాంకు సాధించారు. అలాగే 15 మంది విద్యార్థులు మంచి మంచి ర్యాంకులు సాధించి సీటు సంపాదించే అర్హతను సాధించారు. వీరందరు కొమ్మారెడ్డి పాఠశాలలో విద్యను అభ్యసించి ఎస్ఎస్‌సి ఫలితాల్లో 588 నుంచి 580 లోపు మార్కులు సాధించినవారే వీరందరిని కొమ్మారెడ్డి పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ సిబ్బంది అభినందించారు.

తాగునీటి ఎద్దడిపై అధికార పార్టీ వైఫల్యం : బొడ్డు

విశాలాంధ్ర-పెడన : వేసవికాలం మొదలై మూడు నెలలు అయినప్పటికీ మంచినీటి సరఫరాపై మున్సిపల్ పాలకవర్గం నిమ్మకు నీరేత్తినట్టు మచ్చుకైనా సమీక్ష సమావేశం జరపలేదని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ధ్వజమెత్తారు. పెడన పట్టణంలో తాగునీటి సమస్యపై శనివారం ఆయన నివాస గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 వేల మంది ప్రజలు ఉన్న పట్టణంలో తాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనాన్నరు. పరిపాలన చేయాల్సిన ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు వేసవి మొదలై మూడు నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు పెడన పట్టణ ప్రజల దాహార్తిని తీర్చటంలో ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, ప్రతిరోజు ప్రతి మనిషికి 135 లీటర్లు మంచినీరు ఇవ్వాల్సిన పురపాలక సంఘం కేవలం రోజు విడిచి రోజు అది కూడా నీరు వస్తుందో రాదో వస్తుందో లేదో తెలియదన్నారు.

రేమల్లి, మామిళ్లకు ఎమ్మెల్యే కొడాలి నాని అభినందనలు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రేమల్లి నీలాకాంత్ (పసి), ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళ ఎలీషాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అభినందించారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే కొడాలి నాని స్వగృహంలో నూతనంగా ఎన్నికైన పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి), ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళ ఎలీషాలను కొడాలి అభినందిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ఎస్సీ సెల్ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నందివాడ ఎంపిపి పెయ్యిల ఆదాం, నాయకులు పసలాది ఏసుబాబు, పెనుమూడి రమేష్, వెంపటి సైమన్, చొప్పల జోషి, తబేటి విజయరాజు, మెండా రవికుమార్, సురేఖ, రుద్రపాటి శ్రీనివాస్, కొంగల దిలీఫ్, మామిళ్ళ రాజేష్, మన్నేపల్లి తేజా, బంగారు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' శుక్రవారం ముగిసింది. శనివారం ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ గ్రామస్తులుచ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. గ్రామంలో అంతర్గత రహదారులు నిర్మాణానికి గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్డు వేయాల్సిందిగా పిఆర్ అధికారికి సూచించారు. అదేవిధంగా మొక్కజొన్న రైతులను ఏ విధమైన ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు చేయించటానికి తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారికి సూచించారు. గ్రామ సర్పంచ్ కొమరగిరి అంజలి అధ్యక్షతన జరిగిన అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పీటిసి రాజులపాటి పార్వతి, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎండిఓ వి సుధా ప్రవీణ్, ఏవో కంచర్ల శివప్రసాద్, పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం .ఎస్.ఎస్. మూర్తి,వివిధ శాఖలఇంజనీరింగ్ అధికారులు బి రామారావు, కే శివరామప్రసాద్, వి భాస్కర రావు, ఏపిఎం. సిహెచ్ ప్రధాన రావు, ఏపీవో కే లక్ష్మీరెడ్డి, విద్యుత్ శాఖ ఎల్ .ఐ.శ్రీహరి, వీఆర్వో ఎం నవీన్ రెడ్డి తదితరులు తో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

ఎస్టీలకు ప్రభుత్వమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నివాసముంటున్న ఎస్టి (యానాదులు)లకు ప్రభుత్వం గుర్తించి అర్హత ఉన్న 15 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగింది. ఆ స్థలాలలో ఇల్లు నిర్మించుకోవటానికి తగిన ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థలాలు స్థలాలుగానే ఉండిపోతున్నాయి. ఈ విషయమై సంబంధిత పై అధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయ ఏవో ఆ గ్రామ సచివాలయాల లేఅవుట్ల ప్రత్యేక అధికారి ఎన్వి రమణ రావు శనివారం లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి వెలుగు సిసి లూర్దు మేరీ పాల్గొని ఆ 15 మందిలో ఇద్దరుకు మాత్రమే గ్రామ సమాఖ్య గ్రూపులో నుండి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన 13 మంది ఇల్లు కట్టుకోవాలని ఆసక్తి ఉన్నప్పటికీ వారి స్థితి లేనందున నిర్మించుకోలేకపోతున్నామని ప్రత్యేక అధికారికి వివరించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఆ గ్రామంలో ఉన్న 15 మంది ఎస్టీలకు ఇల్లు నిర్మించి పెట్టాలని ఆ అధికారిని ప్రాధేయపడి అడుగుతున్నారు. లేదా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయగలిగితే ఇల్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేటికి జమకాని డ్వాక్రా రుణమాఫీ మూడవ విడత నగదు

విశాలాంధ్ర-మోపిదేవి : డ్వాక్రా రుణమాఫీ మూడవ విడత సొమ్ము రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ కొన్ని డ్వాక్రా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయక పోవడం అభ్యంతరకర మని టీడీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. తెలుగు మహిళ ఆధ్వర్యంలో మోపిదేవిలో భారీ ర్యాలీ, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇంచార్జి ఎంపీడీఓ, డ్వాక్రా ఏపీఎంలకు అర్జీలు సమర్పించారు. బటన్ నొక్కగానే డబ్బులు లబ్ధిదారుల ఖాతాలకు చేరిపోతాయని ఆర్భాటంగా చెప్పుకోవటం ఎందుకు? లబ్దిదారులను బ్యాంకుల చుట్టూ, డ్వాక్రా కార్యాలయాల చుట్టూ తిప్పటం ఎందుకని ప్రశ్నించారు. రుణమాఫీ సొమ్ము కొన్ని సామాజిక వర్గాలకు జమ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రుణమాఫీ రావాల్సిన సామాజిక వర్గాల కార్పొరేషన్లలో సొమ్ము లేదనే అంశం కూడా బయటకు వచ్చిందన్నారు. నిధులు సమకూర్చుకునే సత్తా లేనప్పుడు బటన్ నొక్కుడు బిల్డప్పులు ఎందుకు అన్నారు. తక్షణమే మిగిలిన సంఘాలకు రుణమాఫీ చెల్లించాలని డిమాండ్ చేశారు. మోపిదేవి, చల్లపల్లి ఎంపీపీలు రావి దుర్గావాణి, కోట విజయరాధిక, తెలుగు మహిళ జిల్లా, నియోజకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో పేర్ని నాని

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో కొలువుతీరిన శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మాజీ మంత్రివర్యులు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (పేర్ని నాని) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన పేర్ని కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు స్వాగతం పలికారు ముందుగా గోమాతకు పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు పేర్ని నాని కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు పేర్ని నాని కుటుంబ సభ్యులను ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల : రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శనివారం తాడంకి లో పొలం లో జలకళ పథకం ద్వారా బోరు వేయుటకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కి ధాన్యం కొనుగోలు విషయంపై కొంత ఇబ్బంది వున్నా దళారుల బారిన పడకుండా వారి పైకము వారికి అందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి యంపిపి కాసాని వేద సుప్రజా వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య వైసీపీ మండల కన్వీనర్ యలమంచిలి గణేష్ బాబు శొంఠి వెంకటేశ్వరరావు పలువురు సర్పంచులు యంపిటిసి లు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పెడన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం పర్యటనను విజయవంతం చేసేందుకు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన పట్టణ అధ్యక్షులు బందారు మల్లికార్జున రావు, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతీన్ ఖాన్ పిలుపునిచ్చారు. వైయస్సార్ పార్టీ నాయకులు పట్టణం లోపలు వార్డులలో పర్యటించి ఆహ్వాన పత్రికను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 21వ కౌన్సిలర్ పిచ్చుక సతీష్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రౌతుల ప్రసాద్ , ఉట్ల. ఓంకారం, రౌతుల అన్నవరం, రియాజుల్ రహమాన, టైలర్ ఇలియాస్, రియాజ్ షరీఫ్, యర్రా. గాంధీ, హజీజ్ పాషా తదితరులు పాల్గొన్నారు

వానపాములలో ఇంటి ఇంటికి తెలుగుదేశం

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి టిడిపి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపిని వచ్చే ఎన్నికలలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా తమ వంతు సహాయం అందించాలని శనివారం ప్రజలను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కూచిపూడి నాగ ఆదిత్య, గ్రామ పార్టీ అధ్యక్షులు వేములపల్లి నరసింహారావు, కూచిపూడి సుబ్బయ్య, జుజ్జువరపు బాబ్జి, మెండెం దాసు, నాని తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
O.S. NO. 448 OF 2015
Between
1.Kommana Gangadhar Tilak
2.Dasari Jayamma - Plaintiffs
And
1.Puttagunta Raghu
2.Siva Ganesh Constructions & Developers, Represented by its Managing Partner - Defendants
To
PUTTAGUNTA RAGHU, S/o. Sivarama krishna, Hindu, aged around 41 years, Resident of FF-1, Sri Raghavendra Residency, Srinivasa Nagar, Poranki, Penamaluru Mandal, Krishna District.
Please take notice that the plaintiffs filed the above suit against you and another defendant and the same is posted for trial and your appearance on 22-6-2023. The Chief Affidavit Copy of PW1 shall be served on you on your appearance before the Honourable Court. You are hereby required to appear before the Honourable Court on 22-6-2023 at 10.30 am either in person or through your Advocate, otherwise the matter will be heard and decide in your absence.
//BY ORDER OF THE COURT//
VENKAT S.P.M. , ADVOCATE
FLAT NO. 301, A.B. PLAZA
PURNACHANDRA NAGAR
VIJAYAWADA 520 013
Cell : 9346185636
VIJAYAWADA DT. 19-5-2023

అడపా బాబ్జీ విగ్రహం ఏర్పాటు చేస్తాం : పంద్రాజు

విశాలాంధ్ర-గుడివాడ : కొడాలి నానిచే మోసం చేయబడిన కాపు నాయకుడు అడపా వెంటకరమణ (బాబ్జీ) విగ్రహాన్ని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తామని టిడిపి సీనియర్ నాయకులు పంద్రాజు సాంబయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజులు అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంత మంది వైకాపా నుండి నూతనంగా రౌడిజం చేసి ఎంతో మంది స్థలాను కబ్జా చేసిన వ్యక్తి టిడిపి నాయకులపై అవాకులు చేవాకులు పేలడం విడ్డురంగా ఉందన్నారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే వ్యక్తి రావి వెంకటేశ్వరరావు అన్నారు. అధికారంలోకి రావడం ఖాయమాని, వచ్చిన వెంటనే గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో అడపా బాబ్జీ విగ్రహాం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మహిళ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు శొంఠి రామకృష్ణ, వసంతవాడ దుర్గారావు, అసిలేటి నిర్మాల, కంచర్ల సుధాకార్, తదితరులు పాల్గొన్నారు.

నిప్పుల కొలిమిలా దివిసీమ

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమ నిప్పుల కొలిమిలా మండుతుంది. గత వారం రోజులుగా దివిసీమ నిప్పుల కుంపటిని తలపించేలా మండుతుండగా గురు, శుక్రవారాలు సూర్య భగవానుడు కొంత మేర శాంతించినప్పటికి శనివారం ఉగ్రరూపం దాల్చి భగ భగ మండేలా యర్రటి ఎండలను ప్రకాశింపచేశాడు. దీనితో 10 గంటల తరువాత బయటకి రావాలంటే దివిసీమ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తప్పని సరి పరిస్థితులలో బయటకి రావలసిన వారు తగు జాగ్రత్తలు తీసుకుని గొడుగుతో పాటు శరీరాన్ని పూర్తిగా కప్పుకుని బయటకి వచ్చారు. బయటకి వచ్చినవారు శీతలపానియాలను, తాటిముంజెలను తీసుకుని కొంతమేర సేదతీరారు. మొత్తం మీద గతంలో ఎన్నడూ లేని విధంగా సూర్య భగవానుడు తీవ్ర ఉగ్రరూపం చూపిస్తున్నాడు. సాయంత్రం 5 గంటల వరకు ఇంటి నుండి బయటకి రావడానికి బయపడుతున్నారు.

కవితలు, సాహిత్యంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : విద్యతో పాటు విద్యార్థులకు కవితలు, సాహిత్యంపై కూడా అవగాహన కల్గి ఉండాలని దివిసీమ కవయిత్రి సింహాద్రి పద్మ అన్నారు. గ్రేడ్ 1 గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులలో భాగంగా శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చెప్పడం, చదవడం, ఇంగ్లీషు గ్రామర్, అంతాక్షరి, కవితలు, తెలుగు పద్యాలు,చెస్ ఆడటం, వైకుంఠపాళి ,పాటలు పాడటం తదితర పోటీలలో శిక్షణ ఇచ్చారు. గ్రేడ్ 1 గ్రంథాలయ అధికారి ప్రభుదాసు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఎమ్. మానస, సి.హెచ్ పద్మ, వి తిరుమలరావు, సింహాద్రి పద్మ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సినీస్వరాలజల్లు చిత్రగీతాల హరివిల్లు

విశాలాంధ్ర-విజయవాడ (కల్చరల్) : మోహన కృష్ణ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం హాలులో జరిగిన చిత్ర గీతాల హరివిల్లు శ్రోతలపై సినీ స్వరాల జల్లు కురిపిస్తూ సాగింది. సంస్థ అధ్యక్షురాలు బి లక్ష్మీబాయి నేతృత్వంలో మోహనకృష్ణ నాయక్ పర్యవేక్షించారు. సంస్థ కార్యదర్శి ఆశయ్య కార్యక్రమ నిర్వహణ చేశారు. గాయనీ గాయకులుగా కృష్ణకుమారి, సువర్ణలక్ష్మి, రూప సత్యశ్రీ, శివనాగలక్ష్మి, కృష్ణసింధు, రసూల్ బాబు,రామశంకరరావు, ఆశయ్య, రైల్వే శ్రీనివాస్, నాయక్‌లు నాటి నేటి చిత్రాలలో పి సుశీల, ఎస్ జానకి, చిత్ర, ఘంటసాల, కజె ఏసుదాస్,ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, నాగూర్ బాబులు పాడిన ఆణిముత్యాల వంటి పాటలను రస రమ్యంగా పాడి శ్రోతల మదిని పులకింపచేశారు. వ్యాఖ్యాతగా డాక్టర్ ఎల్ రామతీర్థ వ్యవహరించారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో శనివారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ ప్రధాన కార్యదర్శి భారత జగన్ సహకారంతో చల్లటి మజ్జిగను 3000 మందికి పంపిణీ చేశారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు యాపిల్ శీను, అల్లి రవి చంద్ సంఘ ప్రతినిధులు మునిని రాజ్యలక్ష్మి, మునిని శివ, గుడ్ల శిరీష, కర్నాటి రాజేశ్వరి, వనం రాజ్యలక్ష్మి, వానపల్లి నాగమణి, కర్నాటి రోహిణి, సంఘపు రాజశేఖర్, కొప్పడపు సురేష్, నాగార్జున,సాయి, మేటికలశీను, గోశిక శీను,తుమ్మ శివ, రెబ్బ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

మినీ డయాలిసిస్ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఎ కొండూరు : స్థానిక ప్రాథమిక వైద్యశాల వెనకనున్న ఆయుష్ భవనంలో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని, తిరువురు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసినా సమావేశ మందిరంలో వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు కిడ్నీ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయంగా ఒక వైద్య బృందాన్ని పంపి ఈ మండలంలో గిరిజనులు పడుతున్న కిడ్నీ వ్యాధులపై సమగ్ర నివేదికను తీసుకొని కిడ్నీ బాధితులకు అవసరమైన మందులను దయాలసిస్ చేయించుకోవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించారన్నారు. ఈ ప్రాంత నీటిలో సిలికా శాతం ఎక్కువ ఉండటంతో ఈ నీటిని తాగడం వల్ల కూడా కిడ్నీ వ్యాధులు ప్రబలుతాయని ఆర్డబ్ల్యూఎస్ అధికారుల ద్వారా తెలుసుకున్న ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఉన్న 21 పంచాయతీలకు కృష్ణా జలాలను అందించాలని లక్ష్యంతో ముందుగా గ్రామాల్లో ట్యాంకులను ఏర్పాటు చేసి ఆ ట్యాంకుల్లో శుద్ధమైన కష్ణా జనాలను ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా అందజేస్తామని వారన్నారు. కిడ్నీ బాధితులు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్యా ఆరోగ్య శాఖ ఎప్పటికప్పుడు కిడ్నీ వ్యాధిగ్రస్తుల కు రక్త పరీక్షలు నిర్వహించి క్రియాటిన్ హెచ్చుతగ్గులను చూసుకుంటూ వారికి అవసరమైన మందులను ఉచితంగా మండల ప్రాథమిక వైద్యశాలలోని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు వైద్య రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ నివాస్ ఎన్టీఆర్ జిల్లా డీఎంహెచ్ఓ సుహాసిని జిల్లాకు చెందిన ఉన్నత అధికారులు. ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు సర్పంచ్ రజిని జడ్పిటిసి భూక్యాగన్యా వివిధ గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు సర్పంచులు పిఎసిఎస్ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డబ్ల్యూఎస్‌లో కాంట్రాక్ట్ కార్మికుల ఆకలి కేకలను ఆలకించండి

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-కంచికచర్ల : జిల్లాలో గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా పథకం (ఆర్డబ్ల్యూఎస్)లో దశాబ్దాల తరబడి అతి తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తూ గ్రామీణ ప్రజలకు త్రాగునీరందిస్తున్న ఆర్డబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికుల ఆకలి కేకలను ఆలకించాలని ఆర్డబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాలను, స్టాండర్డ్ షెడ్యూల్డ్ ఆఫ్‌రేట్స్ ప్రకారమైన ఇచ్చి వారి ఆకలి బాధలను తీర్చాలన్నారు. నందిగామ సబ్ డివిజన్ కంచికచర్ల సెక్షన్‌లో పని చేస్తున్న కార్మికులు గత నాలుగు రోజులుగా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో జరుపుతున్న శాంతియుత చర్చలు నేపథ్యంలో శనివారం కంచికచర్లలో జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్‌కార్మికులకు 9వేల నుంచి 13వేల రూపాయలు మాత్రమే వేతనంగా ఇస్తూ శ్రమదోపిడీ చేస్తున్నారని విమర్శించారు. జిల్లా ప్రభుత్వ అధికారులు ప్రతి సంవత్సరం రోజువారీ కూలీలకు నిర్ణయించే స్టాండర్డ్ షెడ్యూల్డ్ ఆఫ్ రేట్స్ కూడా ఏ సంవత్సరం ఈ కార్మికులకు అమలు జరపటం లేదని తెలిపారు. 2022-23 సంవత్సరానికి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ముఖ్యమైన అన్ని డిపార్టుమెంట్స్ జిల్లా అధికారులతో కూడిన కమిటీ నిర్ణయించిన అన్‌స్కిల్డ్ కార్మికులకు (రోజుకు) రూ.500/-, సెమీ స్కిల్డ్‌కు రూ.600, స్కిల్డ్ కార్మికులకు రూ.700/- ప్రకారం నెలకు రూ.15వేలు, రూ.18 వేలు, రూ.21వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 9వేల నుంచి 13వేల రూపాయలు ఇవ్వటం అత్యంత దారుణం అన్నారు. ఆకాశాన్నంటిన నిత్యావసర వస్తువుల ధరలతో ఈ కార్మికులు ఎంత నికృష్టమైన జీవితాలను గడుపుతున్నారో కాంట్రాక్టర్లకు, అధికారులకు ఏ మాత్రం పట్టకపోవటం శోచనీయం అన్నారు. కార్మికులు సమైక్యంగా పట్టుదలతో ఉద్యమించి శ్రమకు తగిన విధంగా వేతనాలు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి.నర్సింహారావు యూనియన్ కార్యకపాలాలను, సమస్యలను, పోరాటాలకు సంసిద్ధులు కావాలని సూచించారు. బోడియ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దాసు, ప్రసాదు, రామకృష్ణ, థామస్, తరుణ్, విజయ్‌కుమార్, యల్లమందారావు పుల్లారావు, నాని తదితరులు ప్రసంగించారు.

రూ. 2 లక్షలకు నాలుగు నెలల బాలుడిని అమ్మేశారు

కిడ్నాప్ ముఠా అరెస్టు .. రూ.1,71లక్షలు, కారు, బైక్ స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: నాలుగు నెలల బాలుడి కిడ్నాప్ కేసు ఇబ్రహీపట్నం పోలీసులు ఛేదించారు. విశాఖపట్నంకు చెందిన కెల్లా భార్గవి, కర్రీ అంజలి, బోంగు ప్రశాంతి, ఏలూరు రామకృష్ణ, ఏలూరు విజయలక్ష్మీ, విజయవాడకు చెందిన సక్కెట్ల రామకృష్ణలను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.1.71లక్షలు నగదు, బైక్.కారును స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ విలేకరుల సమావేశంలో పశ్చిమ జోన్ ఇన్‌ఛార్జ్ డీసీపీ డాక్టర్ ఏ.అజిత వివరాలను వెల్లడించారు. ఈనెల 18వతేదీన విజయవాడ పాత ప్రభుత్వ ఆస్పత్రి వద్ద కోటమ్మ దంపతులు నాలుగు నెలల బాలుడితో జీవనం సాగిస్తున్నారు. కోటమ్మను భార్గవి భోజం పెట్టి పరిచయం చేసుకుని ఇల్లు ఇప్పిస్తామని నమ్మించి ఇబ్రహీపట్నం తీసుకుని వెళ్లారు. ఖిల్లా వద్ద బాలుడికి వేడి గాలి వస్తున్నానని లోపలికి తీసుకువని వెళ్తామని బైక్‌పై బాలుడిని తీసుకుని రామవరప్పాడు వద్ద ఓ కారులో విశాపట్నం తరలించారు. బాలుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీపట్నం పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విశాఖపట్నంలో ఆ బాలుడిని రూ.2లక్షలకు అమ్మేసినట్లు పోలీసులు గుర్తించి, ఈ ముఠాను అరెస్టు చేశారు. బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సమావేశంలో వెస్ట్ జోన్ ఏసీపీ డాక్టర్ హనుమంతరావు, సీఐ శ్రీను, ఎస్సైలు పాల్గొన్నారు.

ఛార్జీలు...కోతలతో ప్రజల అవస్థలు

విశాలాంధ్ర-తిరువూరు: పెరుగిన కరెంట్ చార్జీలు, అప్రకటిత విద్యుత్ కోతలతో తిరువూరు పట్టణ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని సీపీఐ నగర పంచాయతీ కార్యదర్శి మాలపాటి ఉదయ్ ఆవేదన వ్యక్తంచేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలు, వేళాపాళా లేని కరెంట్ కోతలకు నిరసనగా సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ గతంలో ఇంటికి సగటున 150 యూనిట్లు విద్యుత్ వినియోగిస్తే యూనిట్ కి రూ.4.43 పైసలు చార్జీ వసూలు చేశారని, ఇప్పుడు యూనిట్ కాస్టు పెరగడంతో ఒక్కో మీటర్ పై రూ.200 అదనంగా చెల్లించాల్సి వస్తోందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు వచ్చే రాబడికి పొంతన లేక ఇబ్బంది పడుతున్న సగటు మనిషి రూ.1000 పైబడిన కరెంట్ బిల్లులు చెల్లించే పరిస్థితిలో లేరని ఆయన తెలిపారు. అంతేకాకుండా చెప్పా పెట్టకుండా రోజులో నాలుగైదు సార్లు గంటల తరబడి కరెంట్ కోతలు అమలు చేస్తుంటే చేతివృత్తిదారులు, కార్పెంటర్ లు, టైలర్లు, జ్యూస్ షాప్, వెల్డింగ్ షాప్ నిర్వాహకులు పనులు లేక ఉపాధి కోల్పోతున్నారని, ఇళ్ళలో మోటార్లు, ఫ్యాన్ లు, ఏసీ లు పనిచేయక ప్రజలు దోమల దాడి, ఉక్కపోతతో కంటి మీద కునుకు లేకుండా ఇబ్బంది పడుతున్నారని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా విమర్శించారు. కరెంట్ కోతల వల్ల రక్షిత మంచినీటి పథకాలు పనిచేయక పట్టణ ప్రజలు దాహం కేకలు పెడుతున్నారని కూడా ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, వేళాపాళా లేని కరెంట్ కోతలు నిలిపివేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఉదయ్, నాగుల్ మీరా లు డిమాండ్ చేశారు. తహశీల్దార్ సురేష్ బాబు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు అయినాల ముత్తయ్య, బాణాల అశోక్, బత్తుల వెంకటేష్, పల్లపు మురళి, తోట పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

సినీసంగీత విభావరి

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : గాంధీనగర్‌లోని కౌతాపూర్ణానందం కళావేదికలో శనివారం జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రణవి మ్యూజికల్ అకాడమి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డేవిడ్‌రాజు, స్వాతి, చింతకాయల చిట్టిబాబు, వీరభద్రరావు, చీదెళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ సినిమాల్లోని పాటలు పాడి వినిపించారు. ముందుగా యువగాయకుడు అయ్యప్పన్ సాయికృష్ణ పుట్టినరోజు సందర్భంగా సప్తస్వరాల యువగానరత్న బిరుదుతో సత్కరించారు.

ఉపాధి హామి కూలీ మృతి

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : మండలంలోని శ్రీరామపురం గ్రామానికి చెందిన గురిజాల అక్కమ్మ(58) శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనికి వెళ్లగా అక్కడ పనిచేస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి పోయింది. సమీపంలోని ఉపాధిహామి కూలీలు హుటా హుటిన విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికితరలించారు. అప్పటికే అమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రభుత్వం నుంచి రూ. 50వేలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఏపీవో భాస్కర్ తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే రక్షణనిధి పరామర్శ

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని మేడూరు గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఏసోబు ఇల్లు దగ్ధమైంది వారి కుటుంబాన్ని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ. రక్షణనిధి శనివారం పరామర్శించారు. మీకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రూ.పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి. బాలకృష్ణారెడ్డి ,ఎంపీడీవో ఎరుమల. పిచ్చిరెడ్డి, ఎంపీపీ గోగులమూడి. శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట .శామ్యూల్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మావన సేవే మాధవ సేవ అని డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ అన్నారు,శనివారం మాతృ దేవో భవ వృద్ధ ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత వృద్ధాశ్రమం లోని షెడ్ సరిగా లేదని ఆశ్రమ నిర్వాహకులు కోరగా,డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు ఆశ్రమానికి రూ 35 వేలతో కొత్త షెడ్ నిర్మించారు. షెడ్ నిర్మాణానికి సహకరించిన దాతలకు చిరు సత్కారం చేసి డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు అభినందించారు. ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ యం,గురు నాయుడు సొసైటీ సభ్యుల సేవా కార్యక్రమాలు పట్ల అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,కార్యదర్శి కె,రాము,కోశాధికారి గుర్రం ఏడుకొండలు,మండ రాము,ఫణి మిత్ర బృందం పాల్గొన్నారు,

రక్త సంబంధ వ్యాధులకు అత్యాధునిక చికిత్సలు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: రక్తసంబంధం వ్యాధులకు నేడు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చికిత్స అందించడంలో ఎన్నో వైద్య సేవలు ఉన్నాయని రక్త మార్పిడి సేవల ఇన్చార్జి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ అన్నారు. హీమోఫీలియా సొసైటీ విజయవాడ ఛాప్టర్, నేషనల్ హెల్త్ మిషన్, హిమోగ్లోబినోపతీష్ సంస్థ సంయుక్తంగా నగరంలోని హెరీటల్ ఫార్చ్యూన్ మురళి హెరీటల్ నందు హిమోగ్లోబినోపతీష్, హిమోఫిలియాపై శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని బోధనా ఆసుపత్రుల నుండి జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ వైద్యులు, హిమోగ్లోబినోపతీస్ అండ్ టెస్టింగ్ సెంటర్ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ కిషోర్ రక్త మార్పిడి సేవలపై సవివరంగా తెలియచేశారు. సిడిని హీమోఫీలియా సొసైటీ విజయవాడ ఆఫ్టర్ డాక్టర్ ఎంబిఎస్వి ప్రసాద్, ఛాప్టర్ సభ్యులు పాల్గొన్నారు.

భూముల మార్కెట్ విలువ పెంచితే నిర్మాణరంగంపై అదనపు భారం పడుతుంది

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : మన రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1 వ తారీకు నుండి భూములు మరియు స్థలాల యొక్క మార్కెట్ విలువలను పెంచే నిర్ణయం తీసుకొంటోందనీ, దాని వల్ల నిర్మాణ రంగం పై అదనపు భారం పడుతుందనీ క్రెడాయ్ విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు డి రాంబాబు, ప్రధాన కార్యదర్శి వి.శ్రీధర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న నిర్మాణ రంగం, కొలుకోవడానికి మరింత సమయం పడుతుందన్నారు. అందువల్ల మనపక్కన ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మార్కెట్ విలువలను పెంచకుండా నిర్మాణ రంగానికి, రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం ఇస్తున్నాయనీ గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సంవత్సరానికి భూములు, స్థలాల పై మార్కెట్ విలువల పెంపుదలను వాయిదా వేసి, యధా స్థితిని కొనసాగించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. అది బిల్డర్లకు, ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందనీ వివరించారు.

ఠాగూర్ గ్రంథాలయంను సందర్శించిన సిమ్యాట్ డైరెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ఠాగూర్ స్మారక గ్రంథాలయాన్ని విజయవాడ సీ మ్యాట్ డైరెక్టర్ వి.యస్.మస్తానయ్య సందర్శించి, గ్రంథాలయంలో విభాగాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాల గురించి ఆరా తీసినారు. అనంతరం గ్రంథాలయంలో జరుగుచున్న వేసవి విజ్ఞాన శిబిరంను కూడా సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, గ్రంథాలయాదికారిణి కె.రమా దేవి, గ్రేడ్ 3 గ్రంథ పాలకురాలు వై.ధన లక్ష్మి, సిబ్బంది కే.రాంబాబు, కుమారు, ఫణి బాబు, గోపాలరావు, దుర్గాంబ, శ్రీనివాస శర్మ, టి. సునీతమ్మ, యం.రమాదేవి ఎన్.పద్మావతి, బిడిసి నిర్వహకులు పిల్లి నాగమణి పాల్గొన్నారు.

నగరంలో నేను స్టూడెంట్ సార్ చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : నేను స్టూడెంట్ సర్ చిత్ర యూనిట్ విజయవాడ నగరంలో సందడి చేసింది. ఒక యువకుడు తన సెల్ ఫోన్ పోగొట్టుకున్న నేపథ్యంలో ఎదురయ్యే పరిణామాలను ఈ చిత్రంలో దర్శకుడు చాలా చక్కగా చిత్రీకరించారని హీరో బెల్లంకొండ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఒక హెటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో బెల్లంకొండ గణేష్ మాట్లాడుతూ నేను స్టూడెంట్ సర్ చిత్ర ప్రమోషన్ కార్యక్రమాన్ని విజయవాడ నగరం నుంచి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జబర్దస్త్ రాంప్రసాద్, కమెడియన్ రవితేజ పాల్గొన్నారు.

వినియోగించిన వాటర్ బాటిల్స్‌తో తయారుచేసిన సోనీ డబ్ల్యుఎస్-ఎల్ఎస్ 900 ఎన్ ఎర్త్ బ్లూ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నాయిస్ క్యాన్సిలింగ్ ట్రూలీ వైరెలెస్ ఇయర్‌బడ్ డబ్ల్యుఎస్-ఎల్ఎస్900ఎన్ ను వైవిధ్యంగా ఎర్త్ బ్లూ అనే కొత్త రంగులో విడుదల చేస్తున్నట్లు సోనీ ప్రకటించింది. రీసైకిల్ చేసిన వాటర్ బాటిల్ మెటీరియల్‌ను ఉపయోగించి ఈ కొత్త ఆఫర్ సృష్టించబడింది. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా డబ్ల్యుఎస్-ఎల్ఎస్900ఎన్ సిరీస్ మధ్య సౌకర్యవంతంగా మారడానికి అనుమతిస్తూ మల్టీపాయింట్ కనెక్షన్ కూడా విడుదల చేయబడింది. వాటర్ సర్వర్ బాటిళ్ల నుండి రీసైకిల్ చేసిన పదార్థాల సంభావ్య వినియోగాన్ని విస్తరించే లక్ష్యంతో కొత్త డిజైన్ ఎక్స్‌ప్రెషన్ కోసం దీనిని మొదట సోనీ అభివృద్ధి చేసింది.

చిన్నారుల శ్వాస సంబంధ వ్యాధులను అరికట్టేందుకు అవగాహనే మార్గం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచ ఆస్తమా అవగాహన సందర్భంగా ప్రముఖ మెడికేర్ సంస్థ సిప్లా, తన సాధారణ పేషెంట్, పబ్లిక్ టఫీస్ ను ప్రారంభించింది. చిన్నారుల్లో, ముఖ్యంగా ఆస్తమాతో ఇబ్బంది పడుతున్న వారిలో శ్వాసకోశ సంరక్షణను మెరుగుపరచడంపై మరింత అవగాహనను అందించేందుకు సిద్ధమైంది. చిన్నారుల శ్వాస సంబంధ వ్యాధులను అరికట్టేందుకు అవగాహనే మార్గమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. చిన్నారుల్లో ఆస్తమా గురించి అవగాహనపై కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్, పీడియాట్రిషియన్ డాక్టర్ డాక్టర్ వి. వంశీ శివరామ రాజు మాట్లాడుతూ.. 'వ్యాధి గురించిన అపార్థాలు, చికిత్సకు దూరంగా ఉండడం, అన్నింటికి మించి వ్యాధిని దాచిపెట్టడం కూడా తీవ్రతకు కారణం అవుతుంది. ఇది అంతిమంగా జీవన నాణ్యతను తగ్గిస్తుంది' అని అన్నారు. కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ డాక్టర్ హెచ్. ఖిజర్ బాషా మాట్లాడుతూ.. 'పిల్లల జీవితాలపై ఉబ్బసం ప్రభావం గురించి అవగాహన పెంచడం, వ్యాధి గురించి అపోహలను తొలగించడం చాలా కీలకం. అలా చేయడం ద్వారా, వారి పిల్లలు పూర్తి సామర్థ్యానికి చేరుకుంటారు' అని పేర్కొన్నారు.

ఇల్లులేని వారికీ ఇల్లు : సామినేని

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సాధారణ సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు మార్కపూ డి. గాంధీ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, కెడిసిసి బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ పూట్ల నాగమణి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.వి. ప్రసాద్, తహసిల్దార్ కోట లక్ష్మి కళ్యాణి మరియు వివిధ శాఖల నుండి మండల అధికారులు అందరు హాజరయ్యారు. ఈ సమావేశంలో సామినేని ఉదయ భాను మాట్లాడుతూ వైస్సార్ పేదలందరికీ ఇల్లు పథకంలో ఎవరైన ఇళ్ళు కట్టుకోక పోతే వారికి నోటీసు ఇచ్చి తరువాత అర్హులైన వారి అందరికి ఇళ్ళ పట్టాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని తెలిపారు.

పాలిసెట్‌లో బెజవాడ రాజారావు హైస్కూల్ ఘనత

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షలో బెజవాడ రాజారావు హైస్కూల్ 88శాతం ఉత్తీర్ణత సాధించిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 26 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు మంచి ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధిస్తారని విద్యార్థులను అభినందించారు.

ఘనంగా నెట్టెం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మాజీ మంత్రి నెట్టెం రఘురాం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) గారి ఆదేశాల మేరకు విజయవాడ పశ్చిమ టీడీపీ టీమ్ జగ్గయ్యపేట లోని రఘురామ్ రామ్ గారి స్వగృహం లో కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతు ఇలాంటి మరిన్ని జన్మదిన లు జరుపుకోవాలని కోరుకుంటు పార్టీ కి అయన చేసిన సేవలను భవిష్యత్ లో పార్టీ ని. అధికారం లోకి తీసుకోని రావడానికి ఆయన కు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి కోరారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు ఎంఎస్ బేగ్, జిల్లా కార్యాలయం కార్యదర్శి సారిపల్లి రాధా కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బేవర సాయి సుధాకర్, జిల్లా మీడియా కోర్డినేటర్ యేదుపాటీ రామయ్య,రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ధనేకుల వెంకట సుబ్బారావు,యస్. సీ సెల్ పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర రామారావు,విజయవాడ పశ్చిమ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్,డివిజన్ అధ్యక్షులు కొప్పుల గంగాధర్ రెడ్డి, మైనారిటీ నాయకులు అజీజ్, సోను తదితరులు పాల్గోన్నారు.

అమరావతి రాజధానిని విచ్ఛిన్నం చేసేందుకు సెంటు భూమి పేరుతో జగన్ కుట్రలు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : అమరావతి రాజధానిని విచ్చిన్నం చేసేందుకు సీఎం జగన్ కుట్ర చేస్తున్నారని,జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు ఘాటుగా విమర్శించారు. టీడీపీ పశ్చిమ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ అమరావతి రాజధానినీ ఏ విధంగానన్నా విచ్చిన్నం చేయాలని దుష్ట ఆలోచనతోనే సీఎం జగన్ సెంటు భూమి స్థలాల పేరుతో హడావుడి చేస్తున్నారని తెలిపారు. అమరావతి రాజధానిలో 51వేల మంది పేదలకు సెంటు భూమి చొప్పున ఇస్తున్న సీఎం జగన్ కు పేద ప్రజల మీద ఏమాత్రం ప్రేమ ఉన్నా కనీసం సెంటున్నరన్న సెంట్లు అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు ఇచ్చే పట్టాలపై ప్రజలకు పూర్తి హక్కులు ఉండవని తెలిసి కూడా జగన్ హడావుడి చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో కొన్ని వేల టిడ్కో ఇళ్లు 90 శాతం మీద పూర్తయినా, వాటిని పూర్తి చేసి ప్రజలకు ఇవ్వడం లేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, వారిని తరిమి కొడుతున్నారని పేర్కొన్నారు. ఎంపీ నందిగం సురేష్ , మంత్రి ఆదిమూలపు సురేష్ తెలుగుదేశం నాయకులు చంద్రబాబు పై అవాకులు చవాకులు పేలితే ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు . రానున్న ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉందని తెలిపారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు బూదాల నంద కుమారి, పద్మ, జగదీష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

పునర్వినియోగానికి వీలుగా ప్లాస్టిక్ వస్తువులు

విశాలాంధ్ర-తిరువూరు: పునర్వినియోగానికి వీలుగా ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయాలని తిరువూరు నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ అన్నారు. స్థానిక 4వ సచివాలయం పరిధిలోని 9వ వార్డులో మన ప్రకృతిలో మనకు కనిపించే ప్రతి వస్తువు తిరిగి ఉపయోగపడే ఆర్ఆర్ఆర్ 'రెడ్యూస్ రీయూస్ రీసైకిల్' పద్ధతులను వార్డు ప్రజలకు వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ మూడు దుర్గారావు, సచివాలయ అడ్మిన్ వెంకటేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ వాడపల్లి రమేష్ బాబు, వెల్ఫేర్ సెక్రటరీ హేమలత, మహిళా పోలీసు శ్రీదేవి, వాలంటీర్లు పాల్గొని ట్రిపుల్ ఆర్ ప్రతిజ్ఞ చేశారు.

కొండపల్లిలో ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (ఇబ్రహీంపట్నం) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొండపల్లి పురపాలక సంఘంలో రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్ (ఆర్ఆర్ఆర్) కేంద్రాన్ని కొండపల్లి పురపాలక సంఘం కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న దుస్తులు, బూట్లు, చెప్పులు, టోపీలు, పరుపులు, బెడ్‌షీట్‌లు, దుప్పట్లు పుస్తకాలు, బ్యాగులు, పిల్లలు ఆడుకునే బొమ్మలు, సైకిళ్లు, చక్క కుర్చీలు, ఇనుప కుర్చీలు, టేబుల్స్, చెక్క మంచాలు ఎలక్ట్రానిక్ పరికారాలు, తదితర వస్తువులను ఈ సెంటర్‌కి అందిస్తే వాటి అవసరం ఉన్న ఇతరులకు వాటిని అందిస్తారని తెలిపారు. ఈ సెంటర్‌కు నిరుపయోగ వస్తువులు ఇవ్వదలచిన వారు. వారివారి పరిధిలోని శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీకి సమాచారం ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ సేవలకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

నేటి నుండి మిత్ర క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : నిత్యం వైద్య సేవలతో బిజీగా ఉండే వైద్యులు. వైద్య సిబ్బందికి ఉల్లాసం.. ఉత్సాహం కొరకు మిత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నుండి ' మిత్ర క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.వి. సత్యనారాయణ తెలిపారు. నగరంలోని హాస్పటల్ కాన్ఫరెన్సల్లో క్రికెట్ టోర్నమెంట్కు సంబంధించిన టీషర్టుల ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ గుంటుపల్లి రైల్వే గ్రౌండ్స్ నందు పోటీలు ప్రతి ఆదివారం జరుగుతాయని తెలిపారు. ఈపోటీల్లో వైద్యులు. వైద్య సిబ్బంది పాల్గొనవచ్చని తెలిపారు. మొత్తం 16 జట్లు ఉంటాయని, ప్రతి మ్యాచ్కు 12 ఓవర్లు ఉంటాయని, సెమీ ఫైనల్ మ్యాచ్ లకు మాత్రం 15 ఓవర్లు, ఫైనల్ మ్యాచ్కు 16 ఓవర్లు ఉంటాయని తెలిపారు. హాస్పటల్స్ సిబ్బంది మాత్రమే క్రికెట్ జట్టు సభ్యులుగా ఉండాలన్నారు. ఎవరి కిట్లు వారే తెచ్చుకోవాలని తెలిపారు. ఈపోటీల్లో మొదటి బహుమతి సాధించిన వారికి రు. 10.116లు. రెండవ బహుమతి రు. 5.116లు నగదు బహుమతి. ట్రోఫీ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీల సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ప్రతి మ్యాచ్కు వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ అనూష, పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, చౌటపల్లి గ్రామ కాపురస్తుడు అయిన **గురిజాల గోపి S/o. చౌదరయ్య** అను నేను చౌటపల్లి గ్రామం నుండి వీరులపాడు గ్రామంకు **ది.15-05-2023** తేదీన బైకుపై వచ్చుచు ఉండగా నా యొక్క ఒరిజినల్ పాస్ పోర్ట్ మార్గ మధ్యలో జారి పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియపరచగలరు.

ఫోన్ నెం:6300443767

డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామంలో నివాసం ఉంటున్నటువంటి **తమ్మిశెట్టి వెంకయ్య(లేటు) భార్య అయిన తమ్మిశెట్టి వెంకమ్మ** అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా భర్త తమ్మిశెట్టి వెంకయ్య పేరున జుజ్జూరు గ్రామ రెవెన్యూ నందు భూమి కలిగి ఉన్నది సదరు నా భర్త (ది. 29-11-2010) మరణాంతరము, నా భర్త పేరున గల పట్టాదారు పాసుపుస్తకం నా పేరున మార్చుకున్నాము. కానీ ఆన్‌లైన్ నందు నా పేరు రానందున సదరు నా భర్త పేరును గల ఒరిజినల్ దస్తావేజు తీసుకొని జుజ్జూరు గ్రామం నుండి వీరులపాడు ఎమ్మార్వో ఆఫీసులకు ఆటోలో వెళుతుండగా నా భర్త పేరును గల దస్తావేజు నెంబరు **259/1983** డాక్యుమెంట్స్ ది **10-05-2023**వ తారీకున మార్గం మధ్యలో ఆటో నుండి జారిపడిపోయినవి, సదరు డాక్యుమెంట్స్ ఎవరికైనాను దొరికినచో క్రింది తెలిపిన అడ్రస్ నందు అప్పజెప్పగలరు.

తమ్మిశెట్టి వెంకమ్మ
డోర్ నెంబర్ 6-196-1.
గాంధీ సెంటర్, జుజ్జూరు గ్రామం
ఎన్టీఆర్ జిల్లా-521181